
# గడపగడపకూ వెళ్లి పథకాలను వివరించండి



ధర్మారంలో మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న నర్సింహులపల్లికి చెందిన బీజేపీ కార్యకర్తలు

- కారుకు ఓటేయాలని అభ్యర్థించండి
- ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల ఈశ్వర్
- బీఆర్ఎస్‌లోకి 150 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు
- గులాబీ కండువాకప్పి ఆహ్వానించిన అమాత్యుడు

ధర్మారం, నవంబర్ 11:పార్టీ శ్రేణులు గడగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించాలని ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. శనివారం ధర్మారంలోని రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు పూస్కూరు రామారావు స్వగృహంలో ధర్మారం, నర్సింహులపల్లి గ్రామాల నుంచి కాంగ్రెస్, బీజేపీ నుంచి 150 మంది మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మండల కేంద్రానికి చెందిన బీజేపీ సీనియర్ నేత మల్యాల వెంకటేశం, పుట్ట శీను, పెరుమల్ల మల్లేశ్, కుమార్, చంద్రయ్య,యూత్ నాయకుడు నూనె రమేశ్, సతీశ్, సంజీవ్, నూనె ఓదెలు, గుర్రాల మల్లేశం, సబ్బు రాజశేఖర్, పాములపర్తి శ్రీనివాస్, నూనె స్వామి, లచ్చయ్య , శ్రీనివాస్, మల్లేశం, శ్రీరాములు, నరేశ్, తిరుపతి, మల్లయ్య, శంకరయ్య, శ్రావణ్ పార్టీలో చేరారు. నర్సింహులపల్లి గ్రామ శాఖ బీజేపీ అధ్యక్షుడు కొమ్మ మల్లేశ్ యాదవ్, ఉపాధ్యక్షుడు వేల్పుల శ్రీశైలం యాదవ్, యూత్ అధ్యక్షుడు సందనవేని హరీశ్ యాదవ్, బూత్ ఇన్‌చార్జి దీటి చంద్రమౌళి, మాజీ వార్డు సభ్యుడు సందనవేని సంతోష్ యాదవ్, శ్రీకృష్ణ యూత్ ప్రధాన కార్యదర్శి కొమ్మ విష్ణుయాదవ్,సభ్యులు దాడి శ్రావణ్ యాదవ్,గుండ సాగర్ గౌడ్,పోలం సాగర్ యాదవ్, కొమ్ము పోశాలు,వేల్పుల విజయ్ యాదవ్ తదితరులు కలిసి గ్రామ సర్పంచ్ అడువాల అరుణ జ్యోతి రవి, యాదవ సంఘం మండలాధ్యక్షుడు ఆవుల ఎల్లయ్య, నాయకుడు ఆవుల మల్లయ్య, శ్రీకృష్ణ యూత్ అధ్యక్షుడు మారం రాజు గులాబీ కండువా కప్పుకున్నారు. ధర్మారం వార్డు సభ్యులు మంత్రి ఈశ్వర్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచి కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాగా మండలకేంద్రంలో ఎన్ఆర్ఐ ద్యాగేటి ఉదయ్ యాదవ్‌ను పార్టీలో చేరాలని మంత్రి ఈశ్వర్ ఆయన ఇంటికి వెళ్లి కోరగా ఆయన సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది. కొంత కాలం నుంచి పార్టీకి దూరంగా ఉంటున్న సీనియర్ నాయకుడు, ఉప సర్పంచ్ బొడ్డుల శంకరయ్యతో ఆయన ఇంటికి వెళ్లి మంత్రి చర్చించి పార్టీ విజయం కోసం పనిచేయాలని కోరారు. జడ్పీటీసీ పూస్కూరు పద్మజ, సర్పంచ్ పూస్కూరు జితేందర్‌రావు ,వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి, ఎంపీటీసీ-1 తుమ్మల రాంబాబు, ఆర్‌బీఎస్ జిల్లా సభ్యుడు పూస్కూరు రామారావు, మండల కోఆర్డినేటర్ పాకాల రాజయ్య, క్లస్టర్ సభ్యుడు దేవి రాజలింగయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు రఫీ, రాచూరి శ్రీధర్, గుర్రం మోహన్ రెడ్డి,బాస తిరుపతి రావు, గాజుల రాజు, ఎండీ అజాం బాబా, బండ వరం సుమన్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనలోనే ముస్లింలకు న్యాయం

- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్
- బీఆర్ఎస్‌లోకి మైనార్టీ మహిళా నేత ఫాతిమా
- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన చందర్

గోదావరిఖని, నవంబర్ 11: బీఆర్ఎస్ పాలనలోనే ముస్లింల మైనార్టీలకు న్యాయం జరిగిందని రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. బీఆర్ఎస్ అధినేత అన్ని వర్గాలకు మేలుచేసేలా మ్యానిఫెస్టోను రూపొందించారని చెప్పారు. శనివారం రామగుండంలో గత ఎన్నికల్లో పాలకుర్తి జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేసిన ఫాతిమా బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే రామగుండం బీసీ మోర్చా అధ్యక్షుడు చుక్కల రాములు, సమ్మిరెడ్డికి ఎమ్మెల్యే చందర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలందరు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు జమ్మిబాబు, గోపు ఐలయ్య, జెవి రాజు, కుమార్ ఉన్నారు.

## ఓదెల నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు



పెద్దపల్లి: ఓదెల మండలం గోపరపల్లి నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి, నవంబర్11: పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఓదెల మండలం గోపరపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జంగ రాజిరెడ్డి, బీజేపీ పార్టీ నాయకుడు గుడిపాటి రాజిరెడ్డి, పెద్దపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ పోలపల్లి బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సింగరవేణి ఓదెలు, వార్డు సభ్యులు గోపు రవీందర్ రెడ్డి, జంగ రవీందర్ రెడ్డి , యూత్ అధ్యక్షుడు ఓదెల బాలకృష్ణ జంగ రాజిరెడ్డి, దాసరి నర్సింహ రెడ్డి, బురం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## దాసరిని భారీ మెజార్టీతో గెలిపించాలి..

ఎలిగేడు, నవంబర్ 11: పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి కోరారు. ఎలిగేడులో ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఆయన వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## రెండు రోజులు పత్తి మార్కెట్‌కు సెలవు

పెద్దపల్లి, నవంబర్ 11: దీపావళి పండుగ సందర్భంగా అడ్తిదారులు, ఖరీదుదారుల విజ్ఞప్తి మేరకు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డుకు రెండు రోజుల పాటు సెలవు ప్రకటించినట్లు మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి దేవరాజ్ పృథ్వీరాజ్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 13, 14 (సోమ, మంగళవారం) తేదీల్లో మార్కెట్‌లో క్రయవిక్రయాలు ఉండవని, 15న క్రయవిక్రయాలు యథావిధిగా కొనసాగుతాయని.. రైతులు గమనించాలని కోరారు.

## ఉరేసుకొని వృద్ధుడి ఆత్మహత్య

ఎలిగేడు, నవంబర్ 11: మండలంలోని ధూళికట్టలో శనివారం గ్రామానికి చెందిన కురుమ కనకయ్య(65) బీరన్న గుడివద్ద చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కనకయ్యకు భార్య ముగ్గురు ఆడపిల్లలున్నారు. ఎస్ఐ వెంకటకృష్ణ సంఘటనా స్థలానికి చేరుకొని శవపంచనామా చేసి మృతదేహాన్ని సుల్తానాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. స్థానికంగా ఉన్న చిన్నపాటి గొడవల కారణంగా కనుకయ్య మానసికాందోళనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# బీఆర్ఎస్‌తోనే అన్నివర్గాలకు మేలు



పుట్ట మధూకర్‌తో ముదిరాజ్ కులసంఘం సభ్యులు

- కాంగ్రెస్‌ది ఓటు బ్యాంకు రాజకీయం
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనానికి హాజరు

మంథని, నవంబర్ 11: బీఆర్ఎస్ పాలనలోనే అన్ని వర్గాలకు మేలు జరిగిందని మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. మంథనిలోని ఎస్ఎల్‌బీ గార్డెన్స్‌లో శనివారం ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తెలంగాణ ఫిషరీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్‌తో కలిసి పుట్ట మధూకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంథని ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకుగా వాడుకుంటూ మోసం చేస్తున్నదని మండిపడ్డారు. మంథనిలోని సొసైటీ చెరువులను బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినవారికి లీజ్‌కు ఇచ్చి మత్స్యకారులను నిండా ముంచిందన్నారు. నా సతీమణి పుట్ట శైలజ మంథని సర్పంచ్‌గా, తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత ఈ విషయాన్ని గ్రహించి చెరువులను సొసైటీలకు అందించి, ఆ సొసైటీల ద్వారా మత్స్యకారులకు కేటాయించామన్నారు. ఇప్పుడు ఓట్ల కోసం వస్తున్న కాంగ్రెస్ నేతలను నిలదీయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ముదిరాజ్ కులస్తుల అభ్యున్నతికి కృషి చేస్తున్నదని చెప్పారు. ముదిరాజ్‌లకు ప్రత్యేక శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నామని, మత్స్య సంపదను సైతం మరింత పెంచుకునే ఆలోచన చేసుకోవాలన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు ద్వారా ఆశీర్వదించాలని కోరారు. పిట్టల రవీందర్ మాట్లాడుతూ ముదిరాజ్‌లను రాజకీయంగా, ఆర్థికంగా ముంచింది కాంగ్రెస్ పార్టీయేనని ఆరోపించారు. వారికి సముచితస్థానం కల్పించలేదని మండిపడ్డారు. మత్స్యకారులు ఆలోచించి పనిచేసే పుట్ట మధూకర్‌కు ఓటేయాలని కోరారు.

# స్వరాష్ట్రంలోనే మత్స్యకారులకు మేలు

- రూ. 580 కోట్ల విలువైన చేప పిల్లల పంపిణీ
- ఫిషరీస్ ఫెడరేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్ పిట్టల రవీందర్



మాట్లాడుతున్న తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ రవీందర్

మంథని, నవంబర్ 11: స్వరాష్ట్రంలోనే మత్స్యకారులకు మేలు జరిగిందని తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ అన్నారు. మంథనిలోని ప్రెస్ క్లబ్‌లో శనివారం విలేకరులతో మాట్లాడారు. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మత్స్య రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. 2లక్షల టన్నుల ఉత్పత్తి ఉన్న చేపలు ఏకంగా 4.37లక్షల టన్నులు కు పెరిగిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు అనుబంధంగా ఉన్న బరాజ్‌లు, రిజర్వాయర్ల కారణంగా గతంలో చేపలు పట్టేందుకు 4లక్షల హెక్టార్ల నీటి విస్తీర్ణం ఉండగా ప్రస్తుతం 7లక్షల హెక్టార్లకు పెరిగిందన్నారు. గతంలో ఈ వృత్తిపై ఆధారపడిన వారు 2.80 లక్షల మంది ఉంటే ప్రస్తుతం 4లక్షల వరకు ఉపాధి పొందుతారని చెప్పారు. ఇందులో భాగంగా దాదాపు రూ. వెయ్యి కోట్లతో రాష్ట్రంలోని మత్స్యకారులకు వాహనాలను అందించిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేస్తున్నదని చెప్పారు. ప్రభుత్వం ఎనిమిదేండ్లలో రూ. 580 కోట్లు ఖర్చు చేయగా రూ. 33వేల కోట్ల విలువైన చేపల ఉత్పత్తి సాధించుకోగలిగామని తెలిపారు. ఎలాంటి పన్ను, రుసుము లేకుండా మత్స్యకారులకే తిరిగి ఈ చేపలను అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. మత్స్య సంపద పెంపునకు సీఎం కేసీఆర్ ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ నుంచి శ్రీరాంసాగర్ వరకు దాదాపు 175 కిలో మీటర్ల పొడవున ఉన్నటువంటి గోదావరి నది ప్రవాహాన్ని ఫిషరీస్ కారిడార్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్‌లకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చింది బీఆర్ఎస్ సర్కారేనన్నారు. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం సిట్టింగ్ ఎమ్మెల్యేలకు మాత్రమే సీఎం కేసీఆర్ మళ్లీ టికెట్లు కేటాయించారని, ముదిరాజ్ కులం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే లేక పోవడమే కారణం అనే విషయాన్ని మనం గుర్తుంచుకోవాలన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఎమ్మెల్సీలుగా, జడ్పీ చైర్మన్లుగా, రాజ్యసభ, నామినేటెడ్ పదవుల్లో వారికి ప్రాధాన్యమిస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారన్నారు. మంథని నియోజకవర్గంలోని మత్స్యకారులు, ముదిరాజ్ కులస్తులంతా ఏకమై బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం పిట్టల రవీందర్‌ను ముదిరాజ్ సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పిల్లి శేఖర్, మంథని, ముత్తారం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నూనె కుమార్, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి శివరాజ్, ముదిరాజ్ సంఘం కమాన్‌పూర్ మండలాధ్యక్షుడు పిడుగు భూమయ్య, ముదిరాజ్ సంఘం జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి రెడ్డి శేఖర్, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి అనవేని మల్లేశ్ పాల్గొన్నారు.